పదవ తరగతి

భౌతిక శాస్త్రము

పీరియడ్ పథకములు

# అధ్యాయం - 02 : రసాయన చర్యలు - సమీకరణాలు

**పీరియడ్ పథకము-03 :** రసాయన సమీకరణంలో అదనపు సమాచారం
భౌతిక స్థితి, ఉష్ణోగ్రత మార్పు, వాయువులు వెలువడుట...
రసాయన సమీకరణం తెలియజేసే అంశాలు
రసాయనిక సమీకరణాలు - గణనలు - సమస్యలు

| విషయ విశ్లేషణ | తరగతి గది వాతావరణం | బోధనాభ్యసన పరికరాలు |
|---|---|---|
| **రసాయన సమీకరణంలో అదనపు సమాచారం:**(1)<br>భౌతిక స్థితిని సూచించుట: పదార్థాల భౌతిక స్థితులను వివిధ రకాలుగా సూచిస్తారు. ఘన, ద్రవ, వాయు పదార్థాలను వరుసగా (ఘ), (ద్ర), (వా) అను సంకేతాలతో సూచిస్తారు. జల ద్రావణాలను (జ.ద్రా.)తో సూచిస్తారు. అవక్షేపాలను ↓తో సూచిస్తారు. nagamurthy.weebly.com | **చర్చ:** రసాయన సమీకరణంలో పదార్థాల భౌతిక స్థితులను సూచించుట గురించి చర్చించును.<br>1) $Fe_2O_3$ (s) + 2Al (s) → 2Fe (s) + $Al_2O_3$ (s)<br>Δ<br>2) $2H_2$ ( g ) + $O_2$ (g ) → $2H_2O$ ( l )<br>3) $H_2SO_4$ (aq) + 2NaOH (aq) → $Na_2SO_4$ (aq) + $2H_2O$ | Chart |
| **రసాయన సమీకరణంలో అదనపు సమాచారం:**(2)<br>ఉష్ణ మార్పులను సూచించుట: ఏదైనా రసాయన చర్యలో ఉష్ణం విడుదల అయితే దానిని ఉష్ణమోచక చర్య అంటారు. ఏదైనా రసాయన చర్యలో ఉష్ణం గ్రహించబడితే దానిని ఉష్ణగ్రాహక చర్య అంటారు. ఉష్ణాన్ని Q తో సూచిస్తారు. | **చర్చ:** రసాయన చర్యలో ఉష్ణం విడుదల కావడం లేదా గ్రహించడం వంటి తేడాలను సూచించుట గుర్చి<br>C (s) + $O_2$ (g) → $CO_2$ (g) + Q (exothermic reaction)<br>$N_2$ (g) + $O_2$ (g) → 2NO (g) - Q (endothermic reaction) | |
| **రసాయన సమీకరణంలో అదనపు సమాచారం:**(3)<br>వాయువు వెలువడుటను సూచించుట: ఏదైనా రసాయన చర్యలో వాయువు విడుదల అయితే దానిని ఎగువకు సూచించే బాణం గుర్తుతో (↑) లేదా (వా)తో సూచిస్తారు. | Zn (s) + 2HCl (l) → $ZnCl_2$ ( l ) + $H_2$ (↑)<br>Zn (s) + $H_2SO_4$ (aq) → $ZnSO_4$ (aq) + $H_2$ (↑) | బీకరు<br>Dil. HCl<br>జింక్ గుళికలు |
| **రసాయన సమీకరణంలో అదనపు సమాచారం:**(4)<br>అవక్షేపం ఏర్పడుటను సూచించుట:అవక్షేపం ఏర్పడితే దానిని దిగువకు సూచించే బాణం గుర్తుతో (↓) సూచిస్తారు. | $AgNO_3$ (aq) + NaCl (aq) → AgCl (↓) + $NaNO_3$(aq)<br>$Na_2SO_4$(aq) + $BaCl_2$ (aq) → $BaSO_4$ (↓) + 2NaCl (aq) | బీకర్లు-2<br>$AgNO_3$<br>NaCl<br>నీరు |
| **రసాయన సమీకరణం తెలియజేసే అంశాలు:**<br>(i) ఒక రసాయన సమీకరణం చర్యలో పాల్గొన్న క్రియాజనకాల మరియు చర్య తర్వాత ఏర్పడిన క్రియా జన్యాల పేర్లు, ఫార్ములాలను తెలుపుతుంది.<br>(ii) క్రియాజనకాల, క్రియాజన్యాల అణువుల నిష్పత్తిని తెలుపును.<br>(iii) క్రియా జనకాల, క్రియా జన్యాల పదార్థాల యొక్క సాపేక్ష ద్రవ్యరాశులను (నిష్పత్తిని) తెలియజేస్తుంది.<br>(iv) క్రియా జనకాల, క్రియా జన్యాల మోలార్ నిష్పత్తిని తెలుపును.<br>(v) అవగాడ్రో సంఖ్యను ఉపయోగించి చర్యకు సంబంధించి పదార్థాల అణువుల లేదా పరమాణువుల సంఖ్యను కనుగొనవచ్చును. | **చర్చ మరియు వివరణ:** రసాయన సమీకరణం నుండి తెలుసుకోదగిన వివిధ అంశాల సమాచారము గురించి<br>**Example:**<br>$Fe_2O_3$ (s) + 2Al (s) → 2Fe (s) + $Al_2O_3$ (s)<br>1mol 2mol 2mol 1mol<br>160U 54U 112U 102U<br>80U 27U 56U 51U | Chart |
| **రసాయనిక సమీకరణాలు - గణనలు - సమస్యలు:**<br>ఇవి ముఖ్యంగా 4 రకాలు.<br>1) ద్రవ్యరాశి-ద్రవ్యరాశి సంబంధాలు<br>2) ద్రవ్యరాశి-ఘనపరిమాణం సంబంధాలు<br>3) ఘనపరిమాణం-ఘనపరిమాణం సంబంధాలు<br>4) ద్రవ్యరాశి-ఘనపరిమాణం-అణువుల సంఖ్య సంబంధాలు | **చర్చ:** సమస్యలు సాధించుట గురించి.<br>**Ex-1:** 1120Kg ల ఇనుము పొందాలంటే ఎంత అల్యూమినియం ను ఉపయోగించాలి?<br>**Ex-2:** S.T.P. వద్ద 230gmల సోడియం అధిక నీటితో చర్య చెందితే విడుదలయ్యే హైడ్రోజన్ యొక్క ఘనపరిమాణం, ద్రవ్యరాశి మరియు అణువుల సంఖ్య ను లెక్కించండి. | |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com